# మనం విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

సోమవారం | 23 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 8




## ఘనంగా ఐఏఎస్ వన్ మొకాళ్ళ ఆర్థ్రోస్కోపీ సదస్సు ప్రారంభం




8

## అభివృద్ధి కోసం ఏదైనా అడగండి...

# వెంటనే మంజూరు చేస్తా

**చెర్లోపాలెం గ్రామస్తులు నాకు మంచి మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారు**

**మీరు ఏ పార్టీకి చెందిన నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చారు**

**రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్న**




నర్సీపట్నం సెప్టెంబర్ 22 మనం న్యూస్:-రాష్ట్రవ్యాప్తంగా 100 రోజుల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం పాల్గొన్నారు. సభాపతి అయ్యన్నకు గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు, మహిళలు హారతులు పట్టారు, ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌ను ఆయన గోడకు అతికించారు.శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ, మీ అందరి ఆశీర్వాదంతోనే నేను ఈ రోజు సభాపతిగా ఉన్నాను. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి వంద రోజులు పూర్తయ్యాయి, అని అన్నారు.మీరు ఏ పార్టీకి చెందిన వారు అయినా, నేను మనసులో పెట్టుకోను, నాకు మెజార్టీ వచ్చిన గ్రామాలలో చెర్లపాలెం గ్రామం నుంచి మంచి మెజార్టీ ఇచ్చారని మీరు ఏ పార్టీలకి చెందినా నాకు మంచి ఓట్లు వేసి గెలిపించారని, ఈ సమయంలో పార్టీలు అవేమీ చూడనని అభివృద్ధి కోసం మీకేం

..మిగతా 2లో





## బందిఖానాలో శ్రీ చైతన్య విద్యార్థులు

**కిటికీలోనుంచి అర్తనాదాలు**

**కనీస సౌకర్యాలు లేక నానా అవస్థలు**

**తినే తిండిలో పురుగులు, పడుకునే మంచం పై నల్లులు**

**కనీసం త్రాగటానికి నీరు కూడా లేని దుస్థితి..**

**జైల్లో ఖైదీల వలే బంధించిన కళాశాల యాజమాన్యం**

మధురవాడ సెప్టెంబరు 23మనం న్యూస్.... జీవీఎంసీ 5వ వార్డు పరిధి మరికవలస, మెట్రో మార్ట్ పక్కన ఉన్న శ్రీ చైతన్య జూనియర్ రెసిడెన్సియల్ కళాశాల లో చదువుతున్న విద్యార్థులుకు కనీస సౌకర్యాలు వసతులు లేవని విద్యార్థులు ఆదివారం సాయంత్రం ఆందోళన చేశారు. దీనిపై విద్యార్థులు కళాశాల యాజమాన్యానికి తెలియజేసిన కనీస స్పందన లేకపోవడంతో విద్యార్థులు వాళ్ళు ఉండే హాస్టల్ గదుల కిటికీలో నుండి వాళ్ళ సమస్యలను కాగితాలపై రాసి అటుగా వెళ్తున్న ప్రజలకు విసిరి వాళ్ళ సమస్యలను తెలియజేసారు.మమ్మల్ని కాపాడండి అంటూ విద్యార్థులు అర్థనాధలు వినిపించారు. మమ్మల్ని

..మిగతా 2లో

## విజయవంతంగా ముగిసిన సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు

**వైద్య రంగంలో వచ్చిన మార్పులు పై 67 మంది నిపుణులు ప్రసంగం**

**ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కే రాంబాబు**



2

## ప్రజలకు రక్షణ కల్పించడమే మానవ హక్కుల కౌన్సిల్ ధ్యేయం

**కౌన్సిల్ సభ్యులంతా సమన్వయంతో పని చేయాలి**

**మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి శ్యాం ప్రసాద్ వెల్లడి**



2

## అభివృద్ధి కోసం ఏదైనా అడగండి...
# వెంటనే మంజూరు చేస్తా

**మొదటి పేజీ తరువాయి...**

కావాలో అందరూ కలిసి చెప్పండి, వెంటనే మంజూరు చేస్తాను, అని అభివృద్ధి పనుల మంజూరుపై హామీ ఇచ్చారు. ఆయన నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, అప్పుల సమస్యను ప్రస్తావించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వేల కోట్లు అప్పులు తీర్చుకుంటూ, ఎవరూ చేయలేని పథకాలను అమలు చేశారు, అని వివరించారు.

అదనంగా, మెగా డీఎస్సీ ద్వారా 16,437 మందికి ఉద్యోగాలు కల్పించారని, 65 లక్షల మందికి పింఛన్లు పెంచిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. రైతులు అమ్మిన ధాన్యం బకాయిలకు రూ. 1,674 కోట్లు మంజూరు చేశారని చెప్పారు.చెర్లోపాలెం గ్రామానికి రూ. 10 లక్షలతో రెండు సిమెంట్ రోడ్లు, రూ. 6.18 కోట్లతో ఊరంతా డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించారు.అయన మాట్లాడుతూ, ఇవే తన చివరి ఎన్నికలు అని, ఇకపై పోటీ చేయనని, తనకు ఓపిక ఉన్నంత వరకు ప్రజల రుణం తీర్చుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, అనకాపల్లి జిల్లా పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు కరక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లోకవరపు కుల్లయ్య నాయుడు (బాబులు), నాతవరం మండలం టీడీపీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన ఇంచార్జీ సూర్యచంద్ర , ఇతర ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బందిఖానాలో శ్రీ చైతన్య విద్యార్థులు



**మొదటి పేజీ తరువాయి...**

జైల్లో ఖైదీల వాలే బంధించారు అంటూ వాళ్ళ బాధని రాత పూర్వకంగా వ్యక్తం చేశారు. దీనితో విషయం తెలుసుకున్న పీఎం పాలెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థుల వద్ద వివరణ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎక్కడైతే సమస్యలను మీడియా ద్రుష్టి కి తీసుకొస్తారన్న ఆలోచన తో లోపలికి మీడియాను అనుమతించకుండా కళాశాల యాజమాన్యం అడ్డుకోనే పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు విద్యార్థుల వద్ద వివరాలు అడిగి తెలుసుకోగా వాళ్ళు నిజంగానే తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని చెప్పుకోచ్చారు.అనారోగ్యం పాలైతే ఆర్ ఎంపీ డాక్టర్ తో వైద్యం అందిస్తున్నారు అని విద్యార్థులు ఆవేదన కి గురయ్యారు. విద్యార్థులు వద్ద నుండి లక్షలలో డబ్బులు వసూలు చేస్తూ నాణ్యమైన చదువు ఇవ్వకుండా ఒకే తరగతి గదిలో పరిమితికి మించి 75మంది విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించడం చేస్తున్న విషయం పై కళాశాల యాజమాన్యం పై ప్రజా సంఘాల నాయకులు పి రాజ్ కుమార్ ద్వజమెత్తరు. దీనితో కళాశాల యాజమాన్యం తప్పును ఒప్పుకొని మరల ఇటువంటి తప్పులు దొర్లకుండా తాగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటన కు సంబంధించిన సమాచారం తెలియడంతో పి ఎం పాలెం సీఐ జి. బాలకృష్ణ, ఎస్ ఐ సురేష్ రెసిడెన్షియల్ కళాశాలకు వెళ్లి వివరాలు సేకరించారు.



# విజయవంతంగా ముగిసిన సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు

**విజయవంతంగా ముగిసిన సౌత్ జోన్ ఫిజీషియన్ల సదస్సు**

**వైద్య రంగంలో వచ్చిన మార్పులు పై 67 మంది నిపుణులు ప్రసంగం**

**ఆంధ్ర ప్రదేశ్ ఫిజీషియన్ల సంఘం అధ్యక్షులు, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ కే రాంబాబు**



విశాఖపట్నం: సెప్టెంబర్ 21 మనం న్యూస్: మూడు రోజుల పాటు విశాఖపట్నం కేంద్రంగా సిరిపురంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరిన వేదికగా నిర్వహించిన సౌత్ జోన్ %ు% సౌత్ మిడ్ జోనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియన్ వార్షిక సదస్సు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఫిజిషియన్ల సంఘ అధ్యక్షులు %ు% విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ కే.రాంబాబు మాట్లాడుతూ మూడు రోజులపాటు నిర్వహించిన ఈ సదస్సు విజయవంతమైందని పలు రాష్ట్రాల నుండి 1200 మంది ఫిజీషియన్స్ ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేశారని ఆయన అన్నారు. దేశంలోని 67 మంది వైద్య నిపుణులు ఈ సదస్సు లో ప్రసంగించారన్నారు. ప్రభుత్వ వైద్యులు రక్షణ అంశాల్లో ప్రసంగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వ వైద్య పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్ నాగేశ్వర రెడ్డి తో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ శాకిర్ హుస్సేన్, సతీష్ చంద్ర లు తమ వారి పరిశోధనలు, అనుభవాలు, సూచనలను రానున్న తరం నూతన వైద్యులతో పంచుకున్నారని, ఈ సమావేశాల్లో లండన్ కు చెందిన నిక్ స్మాల్ వుడ్ అనే వైద్యుడు లైవ్ స్క్రీన్ ద్వారా ప్రసంగించారని ఆయన తెలిపారు. మొత్తం మూడు వేదికలుగా జరిగిన ఈ సమావేశాల లో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వైద్యులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ సదస్సులో డెంగ్యూ, మలేరియా, గుండె నొప్పి ముందు ఎలా గుర్తించాలి ,ప్రమాద కర స్థితి లో రోగి వస్తె ఏ విధంగా వైద్య సేవలు ఇవ్వాలో సదస్సు లో నిపుణులు వివరించారు. ఈ సదస్సు లో జరిగిన ప్రధాన అంశాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయనున్నామని తెలిపారు. ఈ సదస్సులో ప్రధానం గా వైద్య పరీక్షలకు మల్టీ పర్పస్ కిట్ లు ద్వారా జ్వరం నుంచి గుండె నొప్పి వరకు అనేక వైద్య సేవలకు ఉపయోగపడుతుందని, అనేక టెస్ట్ ల అవసరం లేకుండా ఒక్క టెస్ట్ కిట్ తోనే అనేక వైద్య ఇబ్బందులు తొలగిపోతాయని ఈ విధంగా నూతన వైద్యులు ముందుకు వెళ్ళాలని పలువురు ప్రముఖులు సూచించారు అన్నారు. నూతన టెక్నాలజీ అంది పుచ్చుకోవటం , టేలిమెడిసిన్, డిజిటల్ ల్యాబ్ రిపోర్ట్ లు టేలిమెడిసిన్, డిజిటల్ ల్యాబ్ రిపోర్ట్ లు బద్రపరచడం.. సి ఎం ఎస్ కంటిన్యూ మెడిసిన్ సిస్టమ్, వైద్య వ్యవస్థ మార్పు కు వైద్యులు అడుగులు వేయాలని ,ఇతర వైద్య నిపుణులతో వైద్య నిపుణులు సంప్రదింపులు జరపాలన్నారు. తద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చునని సూచించామని అన్నారు. అంతేకాకుండా కొవిడ్ ఇతర వైరస్ లు వచ్చినప్పుడు ప్రజలకు సేవ చెయ్యడానికి వైద్యులు సిద్ధంగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు...

## ప్రజలకు రక్షణ కల్పించడమే
# మానవ హక్కుల కౌన్సిల్ ధ్యేయం

**కౌన్సిల్ సభ్యులంతా సమన్వయంతో పని చేయాలి**

**మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి శ్యాం ప్రసాద్ వెల్లడి**



అనకాపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి): మానవ హక్కుల రక్షణకు కవచంగా ఉండడమే మానవ హక్కుల కౌన్సిల్ ముఖ్య ఉద్దేశ్యమని రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి శ్యాం ప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని జార్జిక్లబ్ సమావేశ మందిరంలో మానవ హక్కుల అనకాపల్లి జిల్లా కౌన్సిల్ సభ్యుడు మళ్ల సన్యాసినాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నివారణకు మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులు ప్రజలందరికీ గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వ్యక్తులపై ఫిర్యాదు చేసేందుకు కూడా కౌన్సిల్ సభ్యులు అండగా ఉండాలన్నారు. గడచినా 20ఏళ్లుగా ప్రజలకు మానవహక్కుల కౌన్సిల్ విస్తృత సేవలు అందించడం పట్ల ఏపీ హైకోర్టు న్యాయమూర్తి యు.దుర్గాప్రసాద్ అభినందనీయమన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే మానవ హక్కుల కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇప్పటి వరకు చట్టాలను ఉల్లంఘించిన వారిపై 6వేలు కేసులు నమోదు కాగా వాటిలో 1200 కేసులకు తీర్పు వెలువడిరదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, అడవులను పెంపొందించడం వంటి కార్యక్రమాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. మానవహక్కులను పరిరక్షించే కౌన్సిల్ సభ్యులపై దాడులు జరిగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వచ్చే నవంబరులో జిల్లాలో ఉన్న మానవహక్కుల కౌన్సిల్ సభ్యులకు అనకాపల్లిలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం స్టేట్‌చీఫ్ ఎగ్జిక్యూటివ్ మెంబరు ఎస్.వి. రమణ మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులు ఉల్లంఘిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవచ్చనే అంశాలను వివరించారు. జిల్లాలో కౌన్సిల్ సభ్యులంతా సమన్వయంతో పని చేసి రాష్ట్రంలో అనకాపల్లికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా కౌన్సిల్ సభ్యులంతా పరిష్కరించి బాధితులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బి.సురేష్, అనకాపల్లి, యలమంచిలి, చోడవరం, పాడేరు, నర్సీపట్నం, అరకు ప్రాంతాలకు చెందిన మానవహక్కుల కౌన్సిల్‌కు చెందిన సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖలో యూఎస్ఏ కౌన్సి లేట్ ను ఏర్పాటు చేయాలి

## ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేసిన ఆప్ సబ్ కి ఆవాజ్ సంస్థ ప్రతినిధులు



విశాఖపట్నం సెప్టెంబర్ 22 మనం న్యూస్: ఆప్ సబ్ కి ఆవాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాజీ సుప్రీంకోర్టు జస్టిస్ అబ్దుల్ నజీర్ కు అమెరికా వీసాకు సంబంధించి బయో మెట్రిక్ సెంటర్ ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం లో ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని తెలిపారు. దీనికి అతిథులుగా మూడవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ అయిన టీవీ రమణ, ఆప్ సబ్ కి ఆవాజ్ అడ్వైజరీ బోర్డ్ అయిన డాక్టర్ శెనక్కాయల ఉదయ్ శంకర్, మాజీ హెల్త్ మినిస్టర్ శెనక్కాయల అరుణ కుమారుడు, అడ్వకేట్ కాత్యాయని, జర్నలిస్ట్ మేడిద కృష్ణ, ఎడ్యుకేషనల్ లిస్ట్ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ అఫ్ విద్యా భారతి బి ధరణి ప్రియ, ఆప్ సబ్ కి ఆవాజ్ జనరల్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖపట్నం వైస్ ప్రెసిడెంట్ బావిశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో అమెరికన్ బయోమెట్రిక్ సెంటర్, కౌన్సిలేట్ ఏర్పాటు చేస్తే ఉత్తరాంధ్ర ప్రజలకు కోస్టల్ ఆంధ్ర ప్రజలకు, ఉభయగోదావరి జిల్లా ప్రజలకు కృష్ణా జిల్లా ప్రజలకు సమీప రాష్ట్ర ప్రజలకు ఉపయోగ కరంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఉపాధి అవకాశాలు ఆదాయ మార్గాలు ఏర్పడి ఆంధ్రప్రదేశ్ కు చక్కటి అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విడిపోయిన దగ్గర్నుంచి తెలంగాణలో ఉండిపోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో 60 శాతం ఉన్న ప్రజలు అమెరికా వలస వెళ్ళు తున్నారు. అతి ముఖ్యంగా దిగ్గజ ఐటీ సంస్థలు, ప్రాచీన ఆంధ్ర యూనివర్సిటీ, గీతం డీమ్డ్ యూనివర్సిటీ, విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐ ఐ మ్ వంటి దిగ్గజ సంస్థలు వలన ఆంధ్రప్రదేశ్ కు మేలు జరుగుతుంది అని తెలిపారు.



# 81వ డివిజన్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

అనకాపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి) రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం లో భాగంగా అనకాపల్లి 81వ డివిజన్లో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సూచనల మేరకు అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కీ సూచనలు మేరకు జనసేన పార్టీ 81వ డివిజన్ ఇంచార్జ విల్లూరి హరి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తామని సూపర్ సిక్స్ పథకంలో భాగంగా పెన్షన్ దారులకు వెయ్య రూపాయలు పెంచి 4వేలు రూపాయలు వికలాంగులకు 3 వేలు రూపాయలు పెంచి 6 వేలు రూపాయలు ఇస్తున్నామని రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని ఇది కదా మంచి ప్రభుత్వం అని అన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కూటమి100 రోజుల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలును ప్రజలకు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పివి జగన్మోహన్రావు, కొణతాల శ్రీనివాసరావు, మద్దాల జగదీష్, ఆళ్ల మాధవరావు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పీల రమణారావు, శిలపరశెట్టి భాస్కరరావు, అప్పలరాజు, కె శ్రీనివాసరావు, మద్దాల రామునాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి

## బీచ్ రోడ్ లో స్వీట్లు పంపిణీ

విశాఖపట్నం సెప్టెంబర్ 21 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్ వై ఎం సి ఏ వద్ద సూర్య పవర్ ట్రీ పీపుల్ సోలార్ సంస్థ అధినేత ఎమ్. చంద్రబోస్ వారి ఆధ్వర్యంలో 3000 మందికి స్వీట్ బాక్స్ లు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఎం ఎల్ ఏ గారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకే ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని, సకాలంలో పెన్షన్ లు అన్నా కాంటీన్ లు,దీపావళి కి మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలెండర్లు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగకుమారి, జోన్ 1 మీడియా కో – ఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, కేంబూరి ధనలక్ష్మి, పీతల అవినాష్, అఖిల్, మూర్తియాదవ్, అత్యధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.





# సిపిఎం శాఖ కార్యదర్శిగా టీ నూకరాజు

డుంబ్రిగూడ సెప్టెంబర్ 22 మనం న్యూస్ :- డుంబ్రిగూడ మండల పరిధిలోని అడపవలస సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా టీ నూకరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడపవలసలో జిపిఎస్ పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సీపీఎం పార్టీ శాఖా మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు పరిశీలకునిగా పాల్గొన్నారు. మండల మహాసభ ప్రారంభానికి ముందు సీపీఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్ర పటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించారు. మహాసభకు సిపిఎం పార్టీ మండల సభ్యుడు టి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరను కల్పించాలని చెప్పారు. పివిటిజి లకు అంత్యోదయ కార్డులను మంజూరు చేయాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు. శాఖ పరిధిలో నెలకొన్న సమస్యలతో కూడిన తీర్మానం ను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ పోతురాజు, చెడ్డ మంజుల, చెడ్డ రామ్మూర్తి, కే రాజేష్, వి సురేష్, రఘునాథ్, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత గ్రామాలకు విత్తనాల పంపిణీ కార్యక్రమం

## సాపిడ్ స్వచ్ఛంద సంస్థ




చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 22: గోదావరి మరియు శబరి నది పరివాహక ప్రాంతంలో జులై నెలలో వచ్చిన భారీ వర్షాలు రైతులకు తీవ్ర నష్టం కలిగించాయి. ఈ విపత్తు సమయంలో నష్టపోయిన రైతుల కోసం సాపిడ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వారి పునరావాసం కోసం సహాయం అందించింది. 20 గ్రామాలకు చెందిన 600 మంది రైతులకు జొన్నలు, పెసలు, మినుములు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ విత్తనాల ద్వారా రైతులు తిరిగి పంటలు పండించుకోగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సాపిడ్ సంస్థ డైరెక్టర్ మీరా ఖాదర్ మాట్లాడుతూ, “రైతులకు ఈ సహాయం ద్వారా వారు తిరిగి తమ జీవితాలను గాడిలో పెట్టుకోగలరని ఆశిస్తున్నాం” అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఎస్.కె. అహ్మద్ అలీ, ఉర్మిదాస్, నాగరాజు, లక్ష్మీ జానకి, మరియు మేరీ లక్ష్మి లు పాల్గొన్నారు. ఎస్.కె. అహ్మద్ అలీ మాట్లాడుతూ, “పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల గ్రామాల్లోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పంటల సాగు ద్వారా తమ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని కోరుతున్నాం” అని తెలిపారు.

# జేకే సిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వాలీబాల్ సామాగ్రి పంపిణీ




చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 22: చింతూరు మండల కేంద్రంలోని గొల్ల బజారు, వాడబజారు, ఎస్టీ కాలనీలకు చెందిన యువ క్రీడాకారులు ఇటీవల వాలీబాల్ మరియు నెట్ వంటి క్రీడా సామాగ్రి కోసం విజ్ఞప్తి చేయగా, జేకే సిటీ ట్రస్ట్ ద్వారా వారు కోరిన సామగ్రిని అందించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో, జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెండు వాలీబాల్ లు మరియు ఒక నెట్ ను జేకే సిటీ ట్రస్ట్ సెక్రటరీ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్కే రియాజ్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం




పెదబయలు సెప్టెంబర్ 22మనం న్యూస్ : పాడేరు గిరిజన భవన్ లో ఆదివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడేరు డివిజన్ పెదబయలు మండల కేంద్రంలో గల మొగలిపూరి రాధాకృష్ణ అనే గిరిజనితరుడు నిర్మించిన బహుళ అంతస్తు భవనము నిర్మిస్తుండగా స్థానిక ఎంపీటీసీ, సర్పంచ్ ప్రజాసంఘాల ఫిర్యాదు పై విచారణ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పాడేరు వారు ఫిఫ్త్ షెడ్యూల్ భూభాగంలో 1/70, 1959 ఎల్ టి ఆర్, వేసా చట్టం వర్తించదు అని, ప్రభుత్వ భూములుకు ఎల్ టి ఆర్ కేసులు వర్తించెదను ఎండార్స్మెంట్ ఇచ్చి తప్పుడు తీర్పు ఇస్తున్నారని ఆయన అన్నారు. తహసిల్దార్లకు ఎన్టీఆర్ కేసులు పెట్టకుండా సలహాలు సూచనలు ఇస్తూ గిరిజనేతరులకు అనుకూలంగా అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆదివాసి చట్టాలను తుంగలు తొక్కే అధికారులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పాడేరు ఐటిడిఏ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తమ పందా మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మా సంఘం ద్వారా దశలవారీగా ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టి సాధించి ఆదివాసుల చట్టాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకుని ఆదివాసి హక్కులు చట్టాలు సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అల్లూరి జిల్లా ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యుడు చెండా లోహితాసు, పెనుమల చిరంజీవి, డల్లపల్లి డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ గేమేలి బొంజు బాబు, కమిటీ సభ్యులు వంతల శ్రీను,, కొర్ర ఏసుబాబు, దూసరి చిన్నారావ్, సోమేల బాలరాజు, కిలో రాజారావు, ప్రభాకర్, రిషి కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## ఊరేగింపుకి ఊరంతా ఒక్కటైంది

**భారీ జనశాందోహం నడుమ చంద్రంపాలెం భారీ గణనాధుని నిమజ్జనం**
**లినిర్వహణలో ఉత్సవ కమిటీ సక్సెస్**
**భారీ జనసందోహం నడుమ ఊరేగింపు...**

మధురవాడ సెప్టెంబరు 23 మనం న్యూస్. చంద్రంపాలెంలో భారీ గణనాధునికి ప్రతిష్టించిన చోటే పాలు, పవిత్ర జలాలతో ఘనంగా ఆదివారం సాయంత్రం నిమజ్జనం చేశారు. ఉత్సవ విగ్రహాలను భారీ ఊరేగింపుతో తీసుకుని వెళ్లి రుషికొండ బీచ్ లో నిమజ్జనం చేశారు.

భీమిలి నియోజకవర్గం జివియంసి జోన్ టు 7వ వార్డు మధురవాడ చంద్రంపాలెంలో కొలువుతీరిన 33 అడుగుల భారీ గణనాధుడుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉత్సవ విగ్రహాలు వినాయకుడు , శివ పార్వతులు, సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాలను మేళ తాళాలు, తప్పెట గుళ్ళు, చంద్రంపాలెం శ్రీమన్నారాయణ మహిళా కోలాటం, అరకు ధింసా నృత్యం, కోబ్రా డాన్సులు, చంద్రంపాలెం కర్రసాము, భారీ మందుగుండు సామగ్రితో స్వామి వారి సంబరం చంద్రంపాలెంలో అన్నీ వీధులు ఊరేగింపుతో తిరిగి రుషికొండ బీచ్ నిమజ్జనం నిర్వహించారు.



అనంతరం 33 అడుగుల భారీ గణనాథుడుని ప్రతిష్టించిన చోటే సుమారు ఐదు వందల లీటర్ల పాలు, పంచామృతాలు మరియు పవిత్ర జలాలతో అభిషేకం చేసి నిమజ్జనం చేయడం జరిగింది, ఈ నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యూత్ సభ్యులు చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## చింతూరులో వరద బాధితులకు సమగ్ర విచారణ జరిపి పరిహారం ఇవ్వాలి



చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 22 :చింతూరు మండలం ఇటీవల వరదలతో సతమవుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వర్షాకాలం ప్రారంభం అయినప్పటి నుండి, శబరి మరియు గోదావరి నదుల ఉధృత ప్రవాహం కారణంగా మూడు సార్లు వరదలు సంభవించి ప్రజలు తీవ్రమైన నష్టాలను చవిచూశారు. పంటలు, ఆస్తులు, వ్యాపారాలు దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. అయితే, ప్రభుత్వం అందించే సాయం కొందరికి మాత్రమే అని ఆందోళన చెందుతున్నారు

బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి కలెక్టర్ మరియు ఐటీడీఏ అధికారులను కలిసి బాధితులందరికీ సహాయం అందించాలని కోరారు. ప్రభుత్వం కొందరికే పరిమిత సాయం అందిస్తూ, మిగతా బాధితులను విస్మరించిందని ఆరోపించారు.

కూలీలకు పని లేక, ఆటోలు సంతలకు వెళ్లలేక, చిన్న వ్యాపారులు వ్యాపారం చేయలేక భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారు. వరదలతో ఇళ్లకు నష్టం కలిగి జీవనోపాధి లేకుండా పోయింది. ఆర్థిక సాయం అందకపోవడం వల్ల ప్రజలు మరింత ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు.

ప్రభుత్వం ఇవ్వాల్సిన రూ. 10,000 నష్టపరిహారం అందరికీ అందేలా చూడాలని, లేదంటే తాము మరింత ఆందోళనకు దిగుతామని నేతలు హెచ్చరించారు. ఐటిడిఏ పిఓకి సమస్య వివరించామని, చర్యలు తీసుకోకపోతే ఐ టి డి ఏ ముందు బాధితులతో నిరాహార దీక్షలు చేస్తామని తెలియజేశారు

# మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలి

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ విజ్ఞప్తి**

విశాఖపట్నం సెప్టెంబర్ 21 మనం న్యూస్: ఇటీవల విడుదలైన మన్యం ధీరుడు చిత్రానికి పన్ను మినహాయింపు ఇవ్వాలని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను కోరారు. ఇదే విషయమై ఆదివారం వెంకటేశ్వర థియేటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా నిర్మించిన మన్యం ధీరుడు చిత్రానికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. అయితే అల్లూరి సీతారామరాజు ఆశయాలను ప్రజల్లోకి మరింతగా తీసుకు వెళ్లేందుకు వీలుగా టికెట్స్ లో కొంత భాగాన్ని తామే భరిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో 18 సంవత్సరాల లోపు పిల్లలకు కేవలం 50 రూపాయలకే, పెద్దలకు 100/- రూపాయలకే మన్యం వీరుడు చిత్రాన్ని చూసే అవకాశం వెంకటేశ్వర థియేటర్ విశాఖలో కల్పిస్తున్నామన్నారు. ఈ చిత్రాన్ని ఇప్పటికే కళాబంధు, రాజకీయ దురంధరుడు సుబ్బరామి రెడ్డి స్వయంగా వీక్షించి అభినందించారన్నారు. అదే




విధంగా కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ మన్యం ధీరుడు చిత్రాన్ని హిందీలో అనువదించాలని కోరారన్నారు. అదేవిధంగా ఈ చిత్రంలోని నమోస్తుతే భారతమాత పాటకు జాతీయ అవార్డు వచ్చే విధంగా సిఫార్సు చేస్తామని తెలిపారన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ చిత్రాన్ని చూడాల్సిన చారిత్రాత్మక అవసరం ఉందని పేర్కొన్నారు.

చిత్ర దర్శకుడు, హీరో ఆర్.వీ.వీ.సత్యనారాయణ మాట్లాడుతూ.. మన్యం వీరుడు కమర్షియల్ చిత్రం కాదని .. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరిలోనూ ప్రజ్వలింప చేసే విధంగా నిర్మించామన్నారు. అందుకే తమ చిత్రానికి పన్ను రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని విజ్ఞప్తి చేస్తున్నామని, ఈ సందర్భంగా తెలిపారు. విలేకరుల సమావేశంలో రంగ సాయి మీడియా బాదం గిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వటం కుదరదు

## జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కేసుతో ప్రభుత్వ నిర్ణయం ఖాళీ స్థలాలను ఉద్యానవనాలు ప్రజా ఉపయోగ పనులకే వినియోగించాలని అనీల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు

మధురవాడ సెప్టెంబరు 23మనం న్యూస్....జీవీఎంసీ ఆరో వార్డు ఎమ్.ఎస్.ఆర్ లేఔట్ లొ బట్టర్ ఫ్లై పార్క్ స్థల మార్పిడి పై రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ భూములను ప్రవేట్ వ్యక్తులకు బదిలీ చేయడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు.విశాఖ మధురవాడలో బటర్ ఫ్లై పార్క్ స్థలం ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేస్తూ గత ఏడాది అక్టోబర్ నెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న జీ.వీ.ఎం.సీ కౌన్సిల్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఏపీ హైకోర్టులో పిటీషన్ ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేశారు.గత ఏడాది డిసెంబర్ 20న కేసును విచారణ జరిపిన ఏపీ హైకోర్టు ప్రభుత్వ అభిప్రాయం కోరింది. పార్కు స్థలాలు ఇతర అవసరాలకు వినియోగించకుండా గతంలో సుప్రీం కోర్టు, హై కోర్టు పలు తీర్పులు ఇచ్చినట్టు కోర్టుకు తెలిపిన మూర్తి యాదవ్ వాదనలతో రాష్ట్ర ప్రభుత్వం ఏకీభవించింది.కౌన్సిల్ లో ప్రయివేట్ వ్యక్తులకు ఇవ్వాలని నిర్ణయించి ఆపై జీ.ఓ కోసం ప్రభుత్వం వద్ద నిర్ణయం పెండింగ్ లో ఉందని కోర్టుకు మూర్తి యాదవ్ తెలియజేశారు.ఏ ని ర్ణ య ం తీసుకున్నారో పిటిషనర్ కు ఈ-మెయిల్ ద్వారా తెలియజేయాలని ప్రభుత్వానికి హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది.




ప్రభుత్వ నిర్ణయం నిబంధనలకు విరుద్ధంగా ఉంటే మూడు వారాల్లోగా కోర్ట్ దృష్టికి తీసుకు రావాలని మూర్తి యాదవ్ హై కోర్ట్ సూచించింది.ఈ నేపథ్యంలో జీవీఎంసీ కమిషనర్ కు ప్రభుత్వం జి ఒ నెంబర్ 72, రాష్ట్రంలోని అన్ని నగర పంచాయతీలు, మున్సిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు లేఅవుట్ యొక్క రిజర్వు చేయబడిన బహిరంగ స్థలాన్ని ఉద్యానవనం, ఆట మైదానం, కమ్యూనిటీ నిర్మాణం, పట్టణ అడవుల పెంపకం వంటి ఉద్దేశించిన అసలు ఉపయోగం కోసం కాకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించమని, ప్రత్యామ్నాయ స్థలాలుగా బదిలీకి ప్రతిపాదించవద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు.జీవీఎంసీ కమీషనర్ తదనుగుణంగా తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గత ప్రభుత్వ ఉత్తర్వులు, హై కోర్టు ఆదేశాలను దృష్టిలో ఉంచుకుని మధురవాడ లో సర్వే సంఖ్య 192/12పి లో వున్నా 484.39 మేరకు తమ స్థలం మార్పిడి చేసుకోవడానికి అనుమతించమని దరఖాస్తుదారులు పిల్లా లక్ష్మణ పాత్రుడు, పోతిన అప్పారావు అభ్యర్ధనను జివిఎంసి బటర్ఫ్లై పార్క్ ఎల్పి.నెం.5/1987లో మధురవాడ లో సర్వే సంఖ్య 193/1పిలో 484.39 చదరపు గజలు స్థల మార్పిడి కౌన్సిల్ నిర్ణయాన్ని తిరస్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్ సింఘాల్ ఉత్తర్వులు జారీ చేశారు.




ఈ ఉత్తర్వులతో భూమార్పిడికి ప్రయత్నం చేసిన వైసీపీ నేతలకు చుక్కెదురైంది.

# పాఠశాలలో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థులు

రాజవోమ్మంగి సెప్టెంబర్ 22 మనం న్యూస్: మండల కేంద్రమైన రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులు సౌకర్యార్థం రూ 50,000 వ్యయం తో 1000 లీటర్ల




సింథటిక్ వాటర్ ట్యాంకు, పైప్ లైన్, వాటర్ టాపులతో కూడిన హ్యాండ్ వాష్ (లార్జెస్ట్ సింక్) ను 2004- 2005 కు చెందిన పూర్వ విద్యార్థులుఏర్పాటు చేశారు. ఆదివారం పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం సి హెచ్ వి వి సత్యనారాయణ, పేరెంట్స్ కమిటీ సభ్యులు మరియు పూర్వ విద్యార్థులు కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కత్తిరించి నీటి కులాయి టాప్ లు( హ్యాండ్ వాష్) ప్రారంభించారు.మధ్యాహ్నం భోజనం కార్యక్రమంలో విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో పిల్లలకు ట్యాంక్ తో కూడిన వాటర్ టాపులు ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. గతంలోపాఠశాలలో నిర్వహించినపూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం తమ దృష్టికి పాఠశాలకు చెందిన నాలుగు సమస్యలు తెచ్చారని వీటిలో ప్రధానమైన వాటర్ ట్యాంక్ కులాయి సమస్యను తీర్చడం జరిగిందని పూర్వ విద్యార్థులు చింతలపూడి రాజా, ఈగల జ్ఞానేశ్వర్ ( జానీ)సూర్య కుమారి తదితర పూర్వ విద్యార్థులు తెలిపారు. తన బ్యాచ్ ఇదివరకే రెండు కార్యక్రమాలు చేయడం జరిగిందని ఇది మూడో కార్యక్రమమని తల్లి లాంటి పాఠాశాలకు రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామన్నారు.ఇంచార్జ్ హెచ్ఎం సిహెచ్ వివి సత్యనారాయణ, ఉపాధ్యాయులు సూర్యనారాయణ(నానాజీ), రాజమ్మ పూర్వ విద్యార్థులను అభినందించారు.కార్యక్రమం లో పీఎంసీ సభ్యులు ఎస్ ఎం ఆలి, అనురాధ తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాల సమయంలో పర్యాటకులకు అనుమతి లేదు

## సబ్ కలెక్టర్ కల్పశ్రీ

దేవిపట్నం సెప్టెంబర్ 22 (మనం న్యూస్): ఏజెన్సీలోని భారీ వర్షాల కారణంగా టూరిజం ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో పర్యటకులను అనుమతించడం జరగదు అని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలోని ఎడతెరిపు లేకుండా భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా మైదాన ప్రాంతం నుండి వచ్చే పర్యటకులకు అనుమతి లేదన్నారు పర్యటక ప్రాంతాల వర్షాలు తగ్గి, వాగులు తగ్గేవరకు ఎట్టి పరిస్థితిలో అనుమతించడం జరగదని ఆమె తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు ఎప్పటికప్పుడు తిరిగి వెళ్లే వరకు చాలా జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా కాలువలు దాటేటప్పుడు, కాలువలో దిగేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని టూరిస్టులను ఆమె కోరారు. ఈ భారీ వర్షాలకు కాలువలు పొంగుతున్న సందర్భంగా కాలువలపై నడిచి వచ్చే ప్రజలు ఎట్టి పరిస్థితులను కాలువలు దాటవద్దని ఆమె తెలిపారు.





# వైభవంగా శ్రీనివాస కళ్యాణం

## ఉపకార్ సేవా సంస్థ అధినేత కంచర్ల దంపతుల ప్రత్యేక పూజలు

విశాఖపట్నం సెప్టెంబర్ 22 .. మనం న్యూస్:

ఆరిలోవ తోట గరువు ప్రాంతంలోని ఎన్ని దుర్గ మాంబ ఆలయం ప్రాంగణంలో అత్యంత వైభవంగా చండీ సహిత సుదర్శన యాగం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణాన్ని వేద పండితులు అత్యంత కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకార సేవా సంస్థ అధినేత కంచర్ల అచ్యుతరావు దంపతులు ఈ కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. స్వామితోపాటు ఉభయ దేవరులకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు అచ్యుతరావు దంపతులను చండీ సహిత సుదర్శన యాగం నిర్వాహకులు పూర్ణ కలశతో స్వాగతం పలికారు. అత్యంత భక్తి భావంతో సాగిన ఈ కళ్యాణ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కసింకోటకు చెందిన శ్రీమాన్ రేజేటి రామాచార్యుల పర్యవేక్షణలో ఈ కళ్యాణోత్సవం జరిగింది. అనంతరం కంచర్ల అచ్యుతరావు దంపతులను వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. యాగం ఐదు రోజులపాటు నిర్వహించిన అన్నదానానికి కంచ్లర అచ్యుతరావు పూర్తి ఆర్థిక సహాయం అందజేశారు

# ప్రజల ఆకాంక్షలు అందుకునేలా ప్రజాపాలన

## "ఇది మంచి ప్రభుత్వం" లో ఎమ్మెల్యే గంటాలి

మధురవాడ సెప్టెంబరు 23 మనం న్యూస్....ప్రజల ఆశలు, ఆకాంక్షలకు తగ్గట్టు పనిచేసే ప్రజా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలోకి పెట్టే అనుభవమున్న నాయకత్వం కావాలని కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. జీవీఎంసీ 8 వార్డు ఎండాడలో ఆదివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం 16,347 పోస్టులలో మెగా డీఎస్సీ, రూ. 4 వేలకు పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు, వేల మంది పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ప్రారంభం వంటి ప్రజోపయోగ పథకాల దస్త్రాలపై అధికారం చేపట్టిన రోజే సంతకం పెట్టామని వివరించారు. భీమిలి నియోజకవర్గంలో 4 అన్నా క్యాంటీన్ల ద్వారా రోజుకి 2 వేల మందికి ఆకలి తీరుస్తున్నామన్నారు. దీపావళి నుంచి మహిళలకు 3 ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నామని చెప్పారు. వాలంటీర్ల జోక్యం లేకుండా 60 లక్షల పెన్షన్లు ఒక్క రోజులో అందించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పవిత్రమైన ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా చేశారని జగన్మోహన్ రెడ్డిపై ధ్వజమెత్తారు. సింహాచలంలో కూడా 945 కేజీల కల్తీ నెయ్యి సీజ్ చేశామని, ఇకనుంచి నాణ్యమైన సరకులు వాడేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని చెప్పారు. అనంతరం ఎండాడ చెరువు సందర్శించి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పంచకర్ల సందీప్, చెట్టుపల్లి గోపీ, ఎన్.అప్పారావు, ఎస్.శ్రీనివాస్, జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యమైన ఎండోస్కోపిక్ సేవలందించడమే మా ధ్యేయం

**డాక్టర్ మోహన్ వంశీ**

**ఉత్తరాంధ్ర ప్రజలకు అందుబాటులో**

**అధునాతనమైన సేవలు**

**'నాగి' నార్త్ ఆంధ్ర గ్యాస్ట్రో ఇన్స్టిట్యూట్**

**ఘనంగా ప్రారంభోత్సవం**

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 మనం న్యూస్: ఉత్తరాంధ్ర ప్రజలకు నాణ్యమైన ఆధునిక ఎండోస్కోపీ అడ్వాన్స్ సేవలు అందించేందుకు నిర్ణయించుకున్నామని లివర్, జీర్ణకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ మోహన్ వంశీ తెలిపారు. విశాఖపట్నం జిల్లా పరిషత్ జంక్షన్ ఇస్కాన్ టెంపుల్ రోడ్ లో నాగి నార్త్ ఆంధ్ర గ్యాస్ట్రో ఇనిస్టిట్యూట్ ను నూతనంగా ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. గ్యాస్ట్రో, లివర్, ఎండోస్కోపీ, పేన్ క్రీస్ తదితర విభాగాల్లో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నామని



ఆయన అన్నారు. హైదరాబాదులో నాగేశ్వర్ రెడ్డి టీం తో ఏడేళ్ల పాటు పనిచేశానన్నారు. అనుభవంతో పాటు నాణ్యత పరమైన సేవలు అందించేందుకు నాగి నార్త్ ఆంధ్ర గ్యాస్ట్రో ఇన్స్టిట్యూట్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. నాగి ప్రారంభోత్సవానికి నగరంలో ఉన్నటువంటి ప్రముఖ వైద్యులు పలువురు హాజరయ్యారు. డాక్టర్ మోహన్ వంశీ సేవలు ఉత్తరాంధ్ర ప్రజలకు దశ దిశలా వ్యాపించి ఉపయోగపడాలని ఆశీర్వదించారు.

# చింతూరు వరద బాధితులకు అన్యాయం

**గ్రామపంచాయతీ అధికారులు**

**కొందరికే ప్రాధాన్యత ఇస్తున్నారా?**

చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 22:చింతూరు మండలం లో ఇటీవల శబరి, గోదావరి నదుల ఉధృత ప్రవాహం కారణంగా వరదల కష్టాలలో చిక్కుకుంది. అనేక ఇళ్లు నీటిలో మునిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరద బాధితులకు సాయం అందించే ప్రక్రియలో అధికారులు కొందరికి మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గడచిన ప్రభుత్వ కాలంలో వాలంటీర్ వ్యవస్థ సమగ్రంగా ప్రతి ఇంటికి వెళ్లి విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు గత ప్రభుత్వం సహాయాన్ని స్పష్టంగా వివరాలు సేకరించి వారికి లబ్ధి చేకూర్చారు కానీ ఈ ప్రభుత్వంలో గ్రామపంచాయతీ అధికారులు సమన్వయ లోపమా లేక కొద్ది మొత్తంలో సహాయాన్ని అందించాలి అనే ఆలోచనా? చింతూరు గ్రామపంచాయతీ అధికారుల పనితీరుపై కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది ఇందుకు ఉదాహరణ

గత 15 రోజులుగా, బాధితులకు నష్ట పరిహారం అందించే వివరాలను సేకరించడంలో అధికారులు గోప్యంగా వ్యవహరిస్తున్నారు దేనికోసం, ఈ చర్యలు కొందరికి లబ్ధి చేకూర్చేందుకు మాత్రమే అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా, బాధితుల వివరాలను సేకరించే క్రమంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించాలి లేనిపక్షంలో అందరికీ తెలియజేయాలి. ఆ విధంగా కాకుండా కొంతమంది బాధితుల వద్ద నుండి బ్యాంక్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు వంటి ఆధారాలను సేకరించినప్పటికీ, వారిని విస్మరించారనే వాదనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వాస్తవంగా ముంపునకు గురైన బాధితులందరికీ సరైన సాయం అందించాల్సి ఉండగా, రెండవసారి ఎందుకు ఈ వివరాలు సేకరిస్తున్నారు ఈ విధమైన అధికారుల వైఖరి పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరదలతో సతమవుతున్న ప్రజలకు సాయం అందించాల్సిన అధికార యంత్రాంగం ఇలా కొందరికి మాత్రమే లబ్ధి చేకూర్చడంపై ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని పలువురు అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో, ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని, బాధితులందరినీ సమగ్రంగా సర్వే చేయించి, వారికి తగిన న్యాయం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గుర్తుతెలియని మృతదేహం ఏలూరు కాలవలో లభ్యం

**అనకాపల్లి రూరల్ ఎస్సై వెల్లడి**

అనకాపల్లి సెప్టెంబర్ 22 మనం బ్యూరో:- జిల్లాలోని నాగమ్మ వంతెన కొండకొప్పాక గ్రామం వద్ద ఏలేరు కాలువ వద్ద ఒక గుర్తు తెలియని మృతదేహం లభ్యమైందనీ అనకాపల్లి రూరల్ ఎస్సై ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఏలేరు కాలువ కెనాల్ అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిమితుల్లో ఉందని ఆ మృతదేహం మగ మృతదేహం అని, వయసు 35 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు గలవారు అని తెలిపారు.

అతను 44 సైజు పరిమాణంలో ఇండియన్ గ్యారేజ్ అండ్ కో బ్రాండ్తో ఎరుపు మరియు నీలం రంగు స్ట్రిప్ పూర్తిచేతుల స్లీవ్ చొక్కా ధరించాడు, మరియు నలుపు రంగు రెడీమేడ్ కాటన్ జీన్స్ ప్యాంట్ 36 సైజుతో జాన్ ప్లేయర్స్తో బ్రాండ్ చేయబడింది అని,డిక్సీ స్కాట్ ఫుల్ 95 సైజుతో అండర్ వేర్ నడుము మీద డబుల్ స్ట్రిప్డ్ బ్లాక్ కలర్ వెయిస్ట్ గ్రేడ్ ఉంది అని తెలిపారు. నీటిలో ఉండిపోవడం వలన శరీరమంతా కుళ్లి పోయింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఎవరైనా మనిషి మిస్సింగ్ కేసులను తనిఖీ చేయాలని అధికారులందరూ అభ్యర్థించారు. సంబంధిత వివరాలు ఏమైనా ఉంటే స్టేషన్కు వచ్చి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు. ఒకవేళ దూర ప్రాంతాల్లో ఉంటే అనకాపల్లి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 9440796085 గల నంబరును, మరియు అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గల 9440796075 నంబర్లలో సంప్రదించవచ్చని తెలియజేశారు.



# నాతవరం మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీకి షాక్

**తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైకాపా నాయకులు**



నర్సీపట్నం సెప్టెంబర్ 22 మనం న్యూస్:- నాతవరం మండలం శృంగవరం గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీకి షాక్ తగిలింది, వైసీపీ నాయకుడు సుర్ల కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో సుమారు 50 మంది వైకాపా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి సభాపతి అయ్యన్న తనయుడు వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తెలుగుదేశం పార్టీలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కన్నయ్య నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వంద రోజుల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మపాల లో గవరపేట గణేష్ని దర్శించుకున్న జనసేన ఇన్చార్జ్ భీమరశెట్టి



అనకాపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి): తుమ్మపాలమేజర్ పంచాయతీలో గౌరీ వినాయక ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు గవరపేట వీధిలో గణేష్ నవరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ అన్నసమారాధ నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మన యువ నాయకులు భీమరశెట్టి రా%శీ%కీ స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ బాగోవాలని కోరుకోవడం జరిగిందనీ రాంకీ చెప్పారు. అలాగే ఉత్సవ కమిటీ వారు రాంకీ ని సాదర స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మండల జనసేన పార్టీ నాయకులు చదరం నాగేశ్వరరావు, ఆడారి గోవిందరావు, రాపేటి రామ్ కుమార్, పీల విశ్వేశ్వరరావు, అనకాపల్లి మండల కోర్ కమిటీ సభ్యులు పీలా తాతా నాయుడు, కోన అప్పారావు, వియ్యపు సింహాచలం, అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# కృష్ణాదేవి పేట అటవీర్ రేంజ్ అధికారి సీలేరుకు బదిలీ

గొలుగొండ సెప్టెంబర్ 22 మనం న్యూస్:- కృష్ణాదేవి పేటలో అటవీ రేంజ్ అధికారి సుంకర వెంకట్రావు ఇక్కడ విధులు నిర్వహిస్తూ ఉండేవారు. అయితే ప్రస్తుతం ఆయన సీలేరు బదిలీపై వెళ్తున్నారు, సీలేరులో పనిచేస్తున్న అటవీ రేంజర్ అధికారి శ్రీనివాసరావు కృష్ణాదేవి పేట రానున్నారు.



# స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై కళాజాతర బృందం తో నాటక ప్రదర్శన



అనకాపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోడీ జన్మదిన పురస్కరించుకొని సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 న గాంధీ జయంతి వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగంగా శనివారం సాయంత్రం తుమ్మపాల గ్రామ పంచాయతీ గవరపేట వీధిలో జిల్లా కలెక్టర్, ఆదేశాల స్థానిక శాసన సభ్యులు, ఎంపీ సీఎం రమేష్ సూచనలు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో కళాజాతర బృందం వారి తో నాటక ప్రదర్శన ప్రజలకు వీధుల్లో బహిరంగ ప్రదేశాలలో చెత్త వెయ్యటం వలన భహిరంగ మాల విసర్జన చేయడం వలన, ఇంటి పరిసరాలను అపరి పరిశుభ్రం గా ఉంచుకోవటం వలన కలుగు నష్టాలు, వాటివలన వచ్చే వ్యాధులు ప్రజలు కు వివరించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్, తట్ట పెంటయ్య నాయుడు, ఎంపీటీసీ చదరం నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ కర్రీ బాబీ, ఉప సర్పంచ్ చదరం చిన్న, ఎంపీటీసీలు, వార్డ్ సభ్యులు, గోవిందు మాస్టారు,కొణతల శ్రీను, రాపెటి రామ్ కుమార్,పీలా తాత నాయుడు, పీలా విశేశ్వరరావు, బొడ్డపాటి రాంకుమార్, పల్లెల గణేష్, కరణం శ్రీను, బొడ్డపాటి రాజారావు, కోన అప్పారావు, మోహన్ మరియు కూటమి సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్పిఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్




పెదబయలు సెప్టెంబర్ 22మనం న్యూస్ : సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ జవాన్ల ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పెదబయలు మండలం రూడకోటలో ఆదివారం స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా మూడు రోడ్ల కూడలి వద్ద చెత్త చెదారం అంతా తొలగించి శుభ్రపరిచారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రహదారి చుట్టుపక్కల, ప్రార్థన మందిరం ఆవరణంలో చుట్టూ ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ ఇన్స్పెక్టర్ దివేస్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలందరూ తమ చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారం అంత తొలగించి శు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చుట్టుపక్కల అపరిశు భ్రంగా ఉండటం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బందితోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేంపాడులో టిడిపి ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం



నక్కపల్లి సెప్టెంబర్ 22 మనం న్యూస్ ):- ఇది మంచి ప్రభుత్వం 100 రోజుల పాలనలో చంద్రబాబు ప్రతిభ అంటూ వేంపాడు గ్రామంలో ఇంటింటికి టిడిపి నాయకులు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితమ్మ నాయకత్వంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు అధికారులతో కలిసి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూ గోడపై స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, కుంచే మధు, పల్లా రాంబాబు, నాగరాజు, కల్లేపల్లి వరహాల రాజు ,వెంకటపతి రాజు, అయినంపూడి రవిరాజు ,శ్రీను రాజు తదితరులు ఉన్నారు.



మధురవాడ, మనం న్యూస్
విశాఖపట్నం నగర శివారు చంద్రంపాలెం లో భారీ గణనాధుని 110 కేజీల లడ్డును ఒక లక్ష నలబై వేల పదహారు రూపాయలు కు స్వాతంత నగర్ వాస్తవ్యులు కర్రి రామారావు, చంద్రం పాలెం వాస్తవ్యులు పిళ్ళా రాము వేలం పాట పడి స్వామి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు.




# జనసేన మహిళల సంక్షేమానికి కృషి "బోడపాటి"

నక్కపల్లి సెప్టెంబర్ 22 మనం న్యూస్:- జనసేన పార్టీ మహిళల సంక్షేమానికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు.నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న 11వ రోజు పాయకరావుపేట నియోజకవర్గ జనవాణి కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ పలువురు నుంచి వినతుల స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ మహిళాలకి అండగా జనవాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ అర్జీని పరిశీలించి పరిష్కరిస్తున్న జనవాణి కమిటీ సభ్యులు వాటిని పార్టీ రాష్ట్ర కార్యాలను పంపిస్తామని చెప్పారు.అర్జీలు అందుకున్న వారిలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, పాము గణేష్, యలమంచిలి చందర్రావు, దవరసింగ్ రాజా, జగన్నాధరావు, గిరీష్, బంగారి రాజు, సుంకర సాయి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపులో పట్టుబడిన వాహనాలకు జరిమానా

నక్కపల్లి సెప్టెంబర్ 22 మనం న్యూస్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలు పోలీసులకు పట్టు పడడంతో కేసు నమోదు చేసి జరిమానా విధించారు నక్కపల్లి సర్కిల్ సీఐ కుమార స్వామి అందిన సమాచారం మేరకు తన సిబ్బంది ఎస్సై సన్నిబాబు తో కలిసి వెళ్లి అక్రమ ఇసుక జరుగుతున్న డిఎల్ పురం గ్రామంలో రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఇది ఇలా ఉండగా రాజమండ్రి, రామేశ్వరం పేట వద్ద నుండి ఎక్కడకు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ఏపీ 39 యు ఎక్స్ 4566 నెంబర్ గల లారీని ఉపమాక జంక్షన్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుకున్నారు, ఈ మేరకు సీఐ కుమారస్వామి స్థానిక విలేకరులకు పట్టుబడిన అక్రమ ఇసుక వాహనాలకు ఆదివారం జరిమానా విధించినట్లు తెలిపారు.



# నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరణ




పెదబయలు సెప్టెంబర్ 22మనం న్యూస్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం సహకారంతో వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ నిర్వహిస్తున్న నేషనల్ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ యొక్క పోస్టర్ను అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ అస్రాఫ్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వైజాగ్ షార్ట్ ఫిలిం మేకర్ అసోసియేషన్ ఇప్పటికైనా షార్ట్ ఫిల్మ్ మేకర్స్ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా దేశంలో ఉన్నటువంటి అనేక షార్ట్ ఫిలిం మేకర్స్ కోసం తమ నిర్మించిన చిత్రాన్ని ప్రదర్శించుకోవడానికి అవకాశం కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరు ఈ షార్ట్ ఫిలిం ప్రదర్శన పాల్గొని తమ చిత్రాన్ని ప్రదర్శించుకోవాలని, ప్రదర్శించబడిన ప్రతి సినిమాకు అవార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అసోసియేషన్ కార్యదర్శి ఎల్లాజీ మాట్లాడుతూ ఇప్పటికే 20 పైగా షార్ట్ ఫిలిమ్స్ ఎంట్రీ లు వచ్చాయని ఈనెల 30 తారీఖు వరకు 2 నుంచి 15 నిమిషాలు నిడివి లాగా లఘు చిత్రాలు ఎటువంటి రుగ్మతలకు దారి లేకుండా అశ్లీలతలు ఏ మతం, కులం పై విమర్శ లేకుండా అభ్యుదయ అంశాలతో ఉన్న ఏ చిత్రమైన %జుఅఓఖుఠంప్రశీటఅశ్రీ.ఎఋ౧- వతీఏస్త్రఝఅశ్రీ.ఛశీఎ% కు పంపించగలరని తెలియజేశారు.ఇతర వివరాలకుబి 8919347875 సంప్రదించగలరన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సంతోష్, శంకర్,రావి పట్నాయక్,కృష్ణ,వెంకటరమణ,ముత్యాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ రోడ్లను శుభ్రం చేసిన యూనియన్ బ్యాంక్ అధికారులు

అనకాపల్లి సెప్టెంబర్ 22 మనం బ్యూరో: స్వచ్ఛత హీ సేవ – 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ఎన్టీఆర్ మార్కెట్ యార్డు రోడ్లను యూనియన్ బ్యాంక్ అధికారులు, సిబ్బంది పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం లీడ్ బ్యాంకు




ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ సమైక్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డు పరిసరాల్లోని రోడ్లను శుభ్రపరచడంతో పాటు చెత్తను తొలగించే కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయితీ కార్యాలయం లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

అనకాపల్లి, సెప్టెంబర్ 22 (మనం ప్రతినిధి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి మండలం కొత్తూరు పంచాయితీ కార్యాలయం పరిసరాల్లో పరిశుభ్రతా కార్యక్రమం సర్పంచ్ సప్పారపు లక్ష్మీ ప్రసన్న, పంచాయితీ ఈఓ సుభాష్, గ్రామ నాయకులు వరహాలబాబు, సిబ్బంది ఆదివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని చేపట్టారు. సిబ్బంది తో కలిసి పరిసరాల్లోని చెత్త, చెదరాలను ను తొలగించి పిచ్చి మొక్కలు, గడ్డి, తొలగించి చెత్త తొట్టెలో వేశారు.



# నేడు నక్కపల్లి లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ తాసిల్దార్ అంబేద్కర్

నక్కపల్లి: సెప్టెంబర్ 22 మనం న్యూస్:–జిల్లాలో నక్కపల్లి మండలం లో ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ సోమవారం నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తాసిల్దార్ అంబేద్కర్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ జయరాం ఈనెల 23న ఉదయం 10–00 గంటలకు నిర్వాసితుల నుంచి వినతుల స్వీకరించడం జరుగుతుందని ఇది నక్కపల్లిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏపీఐఐసీ స్థలాలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, భూమిసేకరణలో నేటి వరకు నష్టపరిహారం అందని రైతులు వారి వద్ద ఉన్న పూర్తి డాక్యుమెంట్ ఆధారాలతో హాజరు కావాలని తాసిల్దార్ కోరారు. సోమవారం ఉదయం 10–00 గంటల నుండి, జెడ్.ఎమ్.,ఏపీఐఐసీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , వారి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.



# లయన్స్ క్లబ్ అధ్యక్షునికి అభినందన

విశాఖపట్నం , సెప్టెంబర్ 22 , మనం న్యూస్: కూర్మ న్న పాలెం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రెండవ సారి ఎన్నికైన ఏ. మురళీ ధర్ రెడ్డి నీ ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి బొకే ను అందజేసి అభినందించింది . ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ మురళీధర్ రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కు శ్రేయోభిలాషి గా ఉంటూ సంఘం బలోపేతానికి కృషి చేయడం హర్షణీయం అన్నారు . మురళీ ధర్ రెడ్డి నీ కలిసిన వారిలో సంఘం అధ్యక్షులు ఎన్. కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి జి. ఆనంద్ , కోశాధికారి ఎన్. నర్సింగరావు ఉన్నారు.




# ఘనంగా 'ఐఏఎస్ వన్ మొకాళ్ళ ఆర్థోస్కోపీ సదస్సు ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 మనం న్యూస్ : ఇండియన్ ఆర్థోస్కోపీ సొసైటీ (ఐఏఎస్ ) వన్ మొకాళ్ళ ఆర్థోస్కోపీ సదస్సును హోటల్ నోవొటెల్ లో జ్యోతి ప్రజ్వలన తో ఆదివారం ఘనంగా ప్రారంభించారు . ఈ సందర్భముగా వివిధ రాష్ట్రాలనుండి విచ్చేసిన డాక్టర్. అమీన్ రజని ( ముంబై ), డాక్టర్. సందీప్ బిరరిస్ ( ముంబై ) మరియు డాక్టర్. ప్రహ్లాద్ కుమార్ సింఘి ( మధురై ) మూడు విధములుగా ( మరియు మొకాళ్ళ ఆపరేషన్స్ ) లైవ్ సర్జరీస్ ను నిర్వహించారు. అత్యంత క్లిష్టమయిన ఈ "మొకాళ్ళ ఆపరేషన్స్ " ను మెడికవర్ హాస్పిటల్స్ నుంచి హోటల్ నోవొటెల్ కు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు విభాగాలుగా విభజించి నిర్వహించిన ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలనుండి సుమారు 150 మంది ఆర్థోపెడిక్ వైద్యులు , "ఐఏఎస్ వన్" ప్రతినిధులు మరియు మెడికవర్ హాస్పిటల్స్ రీజినల్ డైరెక్టర్ పద్మజ , సెంట్రల్ హెడ్ డాక్టర్. అరుణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. నరేంద్ర బెండి పాల్గొన్నారు. "ఐఏఎస్ వన్" ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్. శివానంద, డాక్టర్. అస్లాం ఆరిఫ్, డాక్టర్. శ్రీధర్ గంగవరపు, డాక్టర్. ప్రవీణ్ కుమార్ మరియు డాక్టర్. ఆశిష్ కుమార్ ఈ సదస్సును అత్యంత వైభవంగా నిర్వహించారు.

